

**శుభాకాంక్షలు:** మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తలసానికి పద్మారావునగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్,మహిళా నేతలు తదితరులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – బన్సీలాల్‌పేట, డిసెంబర్ 19



**ఆవిష్కరణ:** ఉజ్జయినీ మహంకాళి దేవాలయం రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆలయ ఈవో మనోహర్‌రెడ్డి, చైర్మన్ సురిటి కుటుంబ సభ్యులు, పాలకమండలి సభ్యులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.– బేగంపేట్



**స్పీకర్‌కు అభినందనలు:** *తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మంగళవారం మాల వెలుగు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు మన్యం, నాగయ్య. భాస్కర్‌గౌడ్, బన్నప్ప తదితరులు పాల్గొన్నారు.– బంజారాహిల్స్,డిసెంబర్ 19*

## స్పాసెంటర్‌పై పోలీసుల దాడి

హిమాయత్‌నగర్,డిసెంబర్19: నిబంధ నలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఓ స్పాపై నారాయణగూడ పోలీసులు దాడి చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖైరతాబాద్‌లో నివాసంలో ఉండే రాహుల్ హిమాయత్‌నగర్,వీధి నంబర్ 9లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ను అద్దెకు తీసుకుని వేదిక్ స్పా సెంటర్‌ను నడుపుతున్నాడు.స్పా పేరుతో అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మికంగా స్పా సెంటర్‌పై దాడి చేశారు.నిర్వాహకుడు రాహుల్‌తో పాటు ఇద్దరు కస్టమర్లు,ముగ్గురు యువతులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**BEFORE THE HON'BLE TELANGANA STATE COMMISSION AT: KHAIRATABAD**

**FA No. 740/2022**

BETWEEN
Navnit Motors Pvt, Ltd., Ferrari Showroom
Plot No. C-59, "G" Block, Plaitina Building
Bandra Kurla Complex, Mumbai-400051
**...APPELLANT/COMPLIANANT**
AND
M/s SRK Constructions and Projects Private Limited
H.No. 8-2-293/82/A/732, 4th Floor,
Sasi Icon, Road No. 36, Jubilee Hills,
Hyderabad
**...RESPONDENT/OPP.PARTY**

In obedience to the directions of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission in FA No. 740/2022 dated 14-11-2023 directed the Appellant to get the Notice published in the local edition of Namaste Telangana News paper, and accordingly the publication is being made. The matter now stands posted to 02-01-2024 for Respondent, appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.

(By Order of Court)
Counsel for Appellant
**Sd/- BVS CHALAPATHI RAO**
ADVOCATES
OFFICE AT: FLAT No. 806
KRISHI VALLEY, MITHILA NAGAR,
RESIDENTS WELFARE SOCIETY,
ROAD No. 12, BANJARA HILLS,
HYDERABAD-500034

**CITATION**
**IN THE COURT OF HON'BLE 3rd ADDL SR.CIVIL JUDGE AT: RAICHUR**
**O.S.No.131/2022**
**Urakundamma and others V/S Anjanamma & Others**

To,
Ddeft.No. 9. M/s Sairam Enterprises,
Represented by its partners.
9(a) G.Sudarshan Reddy S/o G.Ramareddy, Aged about:70 years, Occ: Agriculture, R/o Plot No. 166, Road No.76, Jubili Hills, Hyderabad, (T.S.)
9(b) G.Janardhan Reddy, S/o G.Ramareddy, Aged about: 72 years, Occ: Agril., R/o H.No. 108/A MLA Colony, Banjara Hills, Road No.12, Hyderabad (T.S)
9 (c) G.Govardhana Reddy S/o G.Ramareddy, Aged about: 69 years R/o Plot No. 231/A/E MLA Colony, Banjara Hills, Road No.12, Hyderabad (T.S)
9(d) G.Madhusudhan Reddy S/o G.Ramareddy, Aged about: 64 years Occ: Agriculture, R/o H.No. 196/A, MLA Colony, Banjara Hills (T.S)
9(e) T.Chandrabanureddy S/o T.V.Subbareddy, Aged about: 75 years, Occ: Agriculture, R/o Plot No. 10-11, Achuta Co-operative society, Road No. 10, Banjara Hills, Hyderabad (T.S).
9(f) V.Sudarshan Reddy S/o Siddareddy, Aged about: 71 years, Occ: Agriculture, R/o Plot No. 53 B, MLA Colony, Banjara Hills, Road No.12, Hyderabad (T.S)
9(g) K. Sunil Kumar Reddy S/o K. Damodar Reddy, Aged about: 52 years, Occ: Agriculture, R/o H.No17-1-383/42/A, Vijayanagara, 5th Cross, Saidabad, Hyderabad (T.S)

Take notice that the above named plaintiff has brought the suit for a decree of partition and separate possession regarding plaint schedule properties, and also to declare the sale deeds illegal null and void against you and other defts. and you are partners of deft.No.9 and you are made as deft.No.9(a) to 9(g) in the above case. Therefore you are hereby requested to appear before this court on **12-12-2023** at **10-30 a.m.** either personally or through advocate and file W.S. and objection if any, failing which the matter will be decided on merit by placing you ex-parte.
Given under my hand and the seal of the court
//By order of the court//
**Sd/- Basangowda Koppar**
Advocate for plaintiff
Raichur

## త్వరలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం

హిమాయత్‌నగర్,డిసెంబర్19: ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు మంగళవారం ఓల్డ్ కమేలా బస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను కల్పించేందు కు కృషి చేస్తున్నట్లు చెప్పారు.త్వరల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను సైతం ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ దివ్య,బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్,మహేష్,జైస్వాల్ పాల్గొన్నారు.



ఓల్డ్ కమేలా బస్తీలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్

# ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

ఖైరతాబాద్,డిసెంబర్19: కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళితుల్లో అత్యంత వెనుకబడిన ఉప కులాల అభివృద్ధి కోసం వెంటనే ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. మంగళవారం ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బైరి వెంకటేశం మాట్లాడుతూ ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ఉప కులాలను ఆదుకోవాలని,ఎస్సీ ఉపకులాల కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్డీవోతో కాకుండా తహసీల్దార్ ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు మటపతి నాగయ్య, స్వామి బేడ సంగం,తులసీదాస్ గైక్వాడ్‌మాంగ్,బొబ్బిలి రమేష్,గడ్డం యాదగిరిచిందు,రవీందర్ గోసంగి,పస్తం కుమార్ బుడ్గ జంగం,లక్ష్మణ్ పాల్గొన్నారు.



సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



భోలక్‌పూర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ హేమలత

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 19 : బస్తీల్లో తరచుగా డ్రైనేజీ సమస్యలు తలెత్తడంతో ఇటీవల మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నూతన పైపులైన్ ఏర్పాటు కోసం రూ.7 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఆ పనులను భోలక్‌పూర్‌లో మంగళవారం బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత లక్ష్మీపతి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పైపులైన్ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆ దేశించారు. దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నిధులను మంజూరు చేసిన మాజీ మంత్రి తలసానికి భోలక్‌పూర్ బస్తీవాసులు ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గడ్డం శంకర్, విజయలక్ష్మి, శకుంతల, నాగేశ్, శ్రీహరి, సత్యం, విజయ్‌పాల్ పాల్గొన్నారు.

## మాజీ మేయర్ కృష్ణస్వామి సేవలు శ్లాఘనీయం

హిమాయత్‌నగర్,డిసెంబర్19: బహుజన సమాజ సంస్కర్త, హైదరాబాద్ నగర తొలి మేయర్ కీర్తి శేషులు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ సమాజానికి అందించిన సేవలు శ్లాఘ నీయమని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు.కృష్ణస్వామి 56వ వర్ధంతి సందర్భంగా మంగళవారం హైదర్‌గూడ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కృష్ణస్వామి చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోల్ల కరుణాకర్ ముది రాజ్,అధికార ప్రతినిధులు ఆంజనేయులు,కోటికేరామ ముదిరాజ్,నాయకులు డాక్టర్ నెహ్రూనాయక్,శ్రీనివాస్,బోయిని ప్రదీప్, ప్రశాంత్,నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు

బంజారాహిల్స్,డిసెంబర్ 19: బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని ముఫకంజా కళాశాలలో డెఫ్ ఎనేబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు( మూగ చెవిటి) నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో హైదరాబాద్‌లోని 8 పాఠశాలలకు చెందిన సుమారు 110 మంది దివ్యాంగ విద్యార్థులు తమలోని ఆలోచనలను, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వేసిన చిత్రాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఈ పోటీలు నిర్వహిస్తుంటామని వ్యవస్థాపకుడు సందీప్, డైరెక్టర్ రమ్య తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఫార్మా కళాశాల ప్రిన్సిపల్ డా. అనుపమ కోనేరు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.



## హోటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు

బంజారాహిల్స్,డిసెంబర్ 19: నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓ మహిళ ప్రమాదంలో గాయపడేందుకు కారణమైన రెస్టారెంట్ యాజమాన్యంపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కమలాపురి కాలనీలో నివాసం ఉంటున్న కే.దీపిక అనే గృహిణి సోమవారం ఉదయం తన కుమార్తెతో కలిసి స్కూటీ మీద జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 10 మీదుగా వెళ్తున్నారు. అంతెరా రెస్టారెంట్ వద్దకు రాగానే మ్యాన్‌హోల్ పొంగి వాడేసిన వంటనూనె రోడ్డుపై పేరుకుపోవడంతో వారు ప్రయాణిస్తున్న స్కూటీ స్కిడ్ అయి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన దీపిక స్థానికుల సాయంతో శ్రీనగర్ కాలనీలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేరారు. కాగా ప్రమాదానికి కారణం అంతెరా రెస్టారెంట్ నుంచి అక్రమంగా డ్రైనేజీలోకి వదిలిపెట్టిన కిచెన్ వ్యర్థాలే అని వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు దీపిక జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులు ఐపీసీ 336 సెక్షన్ కింద క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాఠశాలకు బీరువా అందజేత



బీరువా అందజేసిన దాతలను సన్మానిస్తున్న హెచ్ఎం మల్లికార్జున్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 19 : భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి తరఫున స్వాతంత్ర్య సమరయోధుడు లింగా లక్ష్మయ్య జయంతిని పురస్కరించుకుని మంగళవారం బీరువాను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలైన లింగా హరీశ్ గాంధీ, వారి సోదరులను, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వై.సి.సుంకి, పూర్వ అధ్యక్షుడు రాంచందర్, లయన్స్ క్లబ్ ప్రస్తుత కార్యదర్శి ఐయోనా డిమ్మిలను పాఠశాల తరఫున హెచ్ఎం మల్లికార్జున్ రెడ్డి శాలువాతో సన్మానించి, ధన్యవాదములు తెలిపారు.

## విద్యార్థులకు నైతిక,ధార్మిక విలువలు నేర్పించాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్19: విద్యార్థులకు నైతిక,ధార్మిక విలువలను నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని టీటీడీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ కుమార్ అన్నారు. గీతా జయంతి సందర్భంగా ఇటీవల నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం హిమాయత్‌నగర్‌లోని టీటీడీ బాలాజీ భవనంలో బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కంఠస్థ పోటీలు ఎంతోగానో ఉపయోగ పడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకల్ అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షుడు త్రినాథ్‌బాబు, సహాయ కార్యనిర్వాహణ అధికారి చతుర్వేదల సత్యనారాయణ, కార్యక్రమ ఆఫీసర్ జి.హరినాథ్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్‌నగర్,డిసెంబర్19: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యంతో పాటు, రూ.10లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి పాల్గొన్నారు.